ఓం నమః శివాయ

● శివరాత్రి వేడుకలకు ఆలయాలు సిద్ధం ● వేలాల జాతరకు 35 బస్సులు... ● నేడు మహా శివరాత్రి



నస్పూర్, మార్చి 7: మహా శివరాత్రి పండుగ పురస్కరించుకొని ఆలయాలు ముస్తాబయ్యాయి. శివ పార్వతుల కల్యాణం రోజున మహా శివరాత్రి పర్వ దినాన్ని వైభవంగా నిర్వహిస్తారు. మాఘమాస బహుళ చతుర్థశి నాడు చంద్రుడు శివుడి జన్మ నక్షత్రమైన ఆరుద్ర యుక్తుడైనప్పుడు, శివుడు లింగాకారంగా ఆవిర్భవించాడని శివ పురాణం పేర్కొంటుంది. మహా శివ రాత్రి పండగను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. శివుడికి బిల్వ పత్రాల సమర్పణ, ఉపవాసం, రాత్రి జాగరం చేస్తారు. రాత్రంతా ఆల యాల్లో అభిషేకాలు, అర్చనలు, పూజలు, శివనామ స్మరణ చేస్తారు. శివ రాత్రి రోజున ఉపవాసం ఉండి జాగారం చేస్తే పుణ్య ఫలం లభిస్తుం దని భక్తుల నమ్మిక. లింగాష్టకం, శివ పంచాక్షరి మంత్రాలను జపిస్తారు. శుక్రవారం మహా శివరాత్రి సందర్భంగా జిల్లాలోని ఆలయాల్లో శివ పార్వ తుల కల్యాణం, వేడుకలను నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. మహా శివరాత్రి రోజున ఉపవాసం ఉండి లింగోద్భవ సమయంలో శివలింగానికి భక్తులు జలాభిషేకం బిల్వార్చన నిర్వహి స్తారు.

గోదావరి పుణ్య స్నానాలు...

గోదావరి తీర ప్రాంతాల్లో మహా శివరాత్రి సందర్భంగా భక్తులు పుణ్య స్నానాలు ఆచరిస్తారు. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేశాయి. గోదావరి నదిలో నీటి మట్టం తగ్గినందున పలు చోట్ల బురదతో నిండి ఉండడం, నీటి కయ్యలు ఎక్కువ ఉన్నందున భద్రత ను కట్టుదిట్టం చేశారు. పుష్కర ఘాట్ల వద్ద స్నానాలు ఆచరించాలని అధికారులు సూచిస్తున్నా రు. ఎలాంటి సంఘటనలు జ రగకుండా పోలీసులు నిఘా ఏర్పాటు చేశారు. గోదావరి నదిలో పుణ్య స్నానా లను ఆచరించి ఇసుక లింగాలకు భక్తు లు ప్రత్యేక పూజలు చేస్తారు. మంచిర్యా ల, నస్పూర్, లక్సెట్టిపేట, చెన్నూరు మున్సిపాలి టీ లతో పాటు తీరంలోని జైపూర్, కోటపల్లి, భీమారం, దండేపల్లి, జన్నారం మండలాల పరిధిలోని పుష్కర ఘాట్ల వద్ద ఏర్పాట్లను చేశారు.

వేలాల జాతరకు 35 బస్సులు...

వేలాల మల్లికార్జునస్వామి జాతరకు భక్తులను తరలించడానికి మంచిర్యాల ఆర్టీసీ అధికారులు 32 బస్సులను ఏర్పాటు చేశారు. ప్రతీ బస్సు రోజుకు ఐదు నుంచి ఆరు టిప్పులను వేయాల్సి ఉంటుంది. భక్తుల రద్దీకి అనుగుణంగా సర్వీసులను నడిపిస్తారు. బస్సు చార్జీ పెద్దలకు రూ. 70, పిల్లలకు రూ. 40గా నిర్ణయించారు. భక్తులు ఆటోలు, మోటార్ సైకిళ్ళు, కార్లు వాహనాలపై జాతరకు తరలివస్తారు.

నేడు వేలాల మల్లన్న జాతర

జైపూర్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వేలాల జాతర ప్రారంభం కానుంది. వేలాల గట్టు మల్లన్నకు విశేష చరిత్ర ఉంది. ఇక్కడి స్వామిని పిలిస్తే పలికే దైవంగా... కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా భక్తులు విశ్వసిస్తారు. మహాశివరాత్రి సందర్భంగా వేలాలలో మూడు రోజులపాటు జాతర జరగనుంది. శివరాత్రి రోజున గుట్టపై వెలిసిన గట్టు మల్లన్నకు భక్తులు గోదావరి నదిలో స్నానాలు ఆచరించి నీటిని కొత్త కుండలో నీరు నింపుకుని గుట్టపైకి కాలినడకన తీసుకువెళ్లి బోనాలు వండి సమర్పిస్తారు. పట్నాలు చెల్లించి రాత్రిపూట జాగారం చేస్తారు. గుట్టపై ఉన్న చెలిమ నీటిని భక్తులకు ప్రసాదంగా పూజారులు అందజేస్తారు. గట్టు మల్ల న్నకు పట్నాలు, బోనాలు చెల్లిస్తారు. అదే రోజు రాత్రి ఒగ్గు పూజారుల ఆధ్వర్యంలో పెద్దపట్నం వేస్తారు. వేలాల మల్లన్న, గట్టు మల్లన్న స్వాములను పంచ ముగ్గుల ప్రియులు (పట్నాలు) అంటారు. బెల్లం, కొత్త బియ్యం, పాలతో వేలాల మల్లన్నకు కొత్తకుండలో బోనం తయారు చేసి ఒగ్గు పూజారుల పూజతో నైవేద్యంగా సమర్పిస్తారు. తెల్లవారుజామున గుట్ట కింద వెలిసిన మల్లికార్జున స్వామిని దర్శించు కుంటారు. స్వామి దర్శనం కోసం బారులు తీరుతారు. అనంత రం నైవేద్యాలు వండి బోనాలను సమర్పిస్తారు. వేలాల జాతరకు తెలంగాణ ప్రాంతం నుంచే కాకా ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ నుం చి భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. మహా శివరాత్రిని పురస్కరించుకుని గుట్ట మల్లన్న, గట్టు మల్లికార్జునస్వామిని దర్శించుకోవ డానికి వస్తు న్న భక్తుల కోసం దేవాదాయ, పంచాయతీ శాఖల ఆధ్వర్యంలో వసతులు ఏర్పాటు చేశారు. మంథని, గోదావరిఖని, మంచిర్యాల, ఆసిఫాబాద్ డిపోల నుంచి బస్సు సౌకర్యం కల్పించినట్లు ఈవో రమేష్ తెలిపారు.



బుగ్గ ఆలయంలో జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీసీపీ

ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలి

వేలాల జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని ఆర్డీవో రాములు పేర్కొన్నారు. గురువారం గుట్ట మల్లన్న, గట్టు మల్లికార్జున స్వామి దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల నీడ కోసం చలువ పందిళ్లు, నీటి వసతి కల్పించాలని సూచించారు. వైద్య సిబ్బందిని నియమించాలని, గోదావరి స్నాన ఘట్టాల వద్ద పారిశుధ్య లోపం తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో జాతరను విజయవంతం చేయాలని సూచించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విద్యాసాగర్, దేవాదాయ కమిటీ సభ్యులు నగేష్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

దండేపల్లి: మహాశివరాత్రి పురస్కరించుకొని మండలం లోని ఆలయాలు ముస్తాబయ్యాయి. ద్వారక గోదావరినది తీరంలో నందీశ్వరుడు, శివాలయం, లక్ష్మీకాంతాపూర్‌లో మల్లికార్జునస్వామి, నందీశ్వరుడు, పెద్దపేటలో అల్లంల పావురాయుడుస్వామి ఆలయాలను అలంకరించారు. పలు జిల్లాల నుంచి యాదవులు కుటుంబసమేతంగా శివరాత్రికి ఒకరోజు ముందు బస చేసి శివరాత్రి రోజున, పట్నాలు, బోనాలు స్వామికి నైవే ద్యం పెట్టి జాగరణ చేస్తారు. గూడెం గోదావరి నది తీరంలో గంగమ్మ తల్లి, శివాలయాలు, నర్సాపూర్‌లో భ్రమరాంబ మల్లికార్జునుడు, నెల్కివెంకటాపూర్‌లోని మాల్ల మల్లన్న, మ్యాదరిపేటలో శివాలయాలను ముస్తాబు చేస్తున్నారు. గోదావరి స్నానాలు ఆచరించేందుకు వచ్చే భక్తుల సౌకర్యాల కోసం ఆలయాల వద్ద వసతులు ఏర్పాట్లు చేయడంలో ఆలయ కమిటీ నిర్వాహకులు నిమగ్నమయ్యారు.



లక్ష్మీకాంతపూర్‌లో శివలింగం



గుట్ట మల్లన్నను దర్శించుకుంటున్న మంచిర్యాల ఆర్డీవో రాములు

బెల్లంపల్లి: బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి సందర్భంగా నిర్వహించే జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని డీసీపీ అశోక్‌కుమార్ అన్నారు. గురువారం కన్నాలలోని బుగ్గ రాజేశ్వర ఆలయంలో జాతర ఏర్పాట్లను పరిశీలించారు. అంతకుముందు ఆలయంలో పూజలు నిర్వహించారు. పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా బందోబస్తు చర్యలు చేపట్టాలన్నారు. జాతర విధులకు సంబంధించి చర్యలు తీసుకున్నామన్నారు. ఏసీపీ రవికుమార్, ఆలయ కమిటీ చైర్మన్ మాసాడి శ్రీదేవి, నిర్వాహకులు అభినవ సంతోష్ పాల్గొన్నారు.

గెలుపే ధ్యేయంగా పని చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న కొప్పుల ఈశ్వర్

నస్పూర్, మార్చి 7: తెలంగాణను దేశంలోనే ఒక రోల్ మోడల్‌గా తీర్చి దిద్దిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని, అభివృద్ధిని వివరిస్తూ పార్టీ కార్యకర్తలు, నాయకులు పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకునే విధంగా కృషి చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. నస్పూర్ పట్టణంలోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశానికి జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ అధ్యక్షత వహించగా మాజీ ఎమ్మెల్యేలు నడిపెల్లి దివాకర్ రావు, దుర్గం చిన్నయ్య, ఇతర ముఖ్య నాయకులు హాజరయ్యారు. కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ తెలంగాణలో పేద బడుగు వర్గాల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బాల్క సుమన్ మాట్లాడుతూ ఈనెల 13న మందమర్రి, రామకృష్ణాపూర్, జైపూర్, భీమారం, చెన్నూరు మున్సిపాలిటీలు, మండలాల సమావేశాలు నిర్వహిస్తామన్నారు. 14న బెల్లంపల్లి నియోజకవర్గం సమావేశాలు జరుగుతాయన్నారు. అధికారులు బీఆర్ఎస్ కార్యకర్తలపై కేసులు నమోదు చేస్తున్నారని, వాటికి భయపడే ప్రసక్తే లేదన్నారు. పెద్దపల్లిలో కాంగ్రెస్, బీజేపీలు లోపాయికారి ఒప్పందం చేసుకుని కాంగ్రెస్ నుంచి బలహీనమైన అభ్యర్థిని బరిలో పెట్టడానికి కుట్రలు జరుగుతున్నాయన్నారు. మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి నియోజకవర్గాలకు చెందిన ముఖ్య నేతలు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



మాట్లాడుతున్న జడ్జి అర్పితమారంరెడ్డి

లక్షెట్టిపేటరూరల్, మార్చి 7: ప్రతీ ఒక్కరు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని లక్షెట్టిపేట సీనియర్ సివిల్ జడ్జి అర్పితమారంరెడ్డి అన్నారు. లక్షెట్టిపేట కోర్టులో గురువారం న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. పలు చట్టాలపై ప్రజలకు, కక్షిదారులకు అవగాహన కల్పించారు. అనంతరం జడ్జి మాట్లాడుతూ ప్రతీ సమస్యకు పరిష్కారం ఉంటుందన్నారు. జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అసదుల్లా షరీఫ్,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కారుకూరి సురేందర్, ఏజీపీ పద్మ, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

బెల్లంపల్లి మున్సిపల్ బడ్జెట్ సమావేశం

బెల్లంపల్లి, మార్చి 7 : బెల్లంపల్లి మున్సిపల్ పాలకవర్గం 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను 18కోట్ల96లక్షల72 వేల రూపాయల అంచనాతో బడ్జెట్‌ను ఆమోదించింది. గురువారం మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ జక్కుల శ్వేత సమక్షంలో సమావేశం నిర్వహించారు. సమావేశానికి కలెక్టర్ బదావత్ సంతోష్, ఎమ్మెల్యే గడ్డం వినోద్‌లు హాజరయ్యారు. పన్నుల రాబడి నుంచి రూ.5.74 కోట్లు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ద్వారా రూ.13.5 కోట్లు, ఇతర డిపాజిట్ల ద్వారా రూ.17 లక్షలు మొత్తం 18కోట్ల96లక్షల72 వేల రూపాయల అంచనా వ్యయం పెట్టారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు, పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ చార్జీలు, రుణ వాయిదాలు చెల్లింపు, హరితహారం కోసం రూ. 57.46 లక్షలు, ఇతర నిర్వహణ ఖర్చులు ఇంజనీరింగ్ జనరల్ అడ్మినిస్ట్రేషన్ టౌన్ ప్లానింగ్ కోసం రూ. 64.60 లక్షలు, ప్రజల సౌకర్యం, వార్డుల అభివృద్ధి కోసం రూ. 11.59 లక్షలు కేటాయించారు. అనంతరం కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణకు చర్యలు చేపడతామని, కౌన్సిలర్లు, అధికారులు, ప్రజలు సహకరించాలన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గడ్డం వినోద్

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రం సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్, కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. ప్రజాపాలన కౌంటర్‌ను ప్రారంభించి మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాల లబ్ధి చేకూరాలంటే ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుల విషయంలో అనుమానాలు ఉన్నా సేవా కేంద్రంలో అధికారులను సంప్రదించి పరిష్కరించుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వివేక్

చెన్నూరు, మార్చి 7: చెన్నూరు పట్టణంలో గురువారం ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పలు అభివృద్ధిపనులకు శంకుస్థాపనలు చేశారు. రూ.15 లక్షలతో గోదావరి తీరాన ఉన్న ఎల్లమ్మగుడి వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. కోటబొగడలో రూ.10 లక్షలతో నిర్మించే కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారంగా పలు అభివృద్ధి పనులను చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, మున్సిపల్ చైర్మన్ అర్చనగిల్డా, వైస్ చైర్మన్‌నవాజుద్దీన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వార్షిక బడ్జెట్ సమావేశంలో ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి పాల్గొన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై పాలకవర్గంతో చర్చించి ఆమోదం తెలిపారు. 2024-25 వార్షిక సంవత్సరానికి గాను రూ.17.33 కోట్లను కేటాయించారు. అదనపు కలెక్టర్ రాహుల్, కమిషనర్ గంగాధర్, మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చనగిల్డా, వైస్ చైర్మన్ నవాజుద్దీన్, కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

భీమారం: ఇటీవల చేకుర్తి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహించగా పలువురికి కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రిలో ఆపరేషన్‌లు చేశారు. ఆపరేషన్ చేయించుకున్న వారు గురువారం వస్తుండగా వేపలబోడ సమీపంలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వారిని పరామర్శించారు. ఆపరేషన్‌లు చేయించిన సత్యనారాయణరెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు.

ఎలక్టోరల్ బాండ్ల ద్వారా బీజేపీకి వచ్చిన ఆదాయాన్ని వెల్లడించాలి



ఎస్‌బీఐ ఎదుట దీక్షలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షురాలు

ఏసీసీ, మార్చి 7 : బీజేపీకి ఎలక్టోరల్ బాండ్ల ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఎస్‌బీఐ బ్యాంకు బహిర్గత పర్చాలని డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అన్నారు. గురువారం రెడ్డి కాలనీ ఎస్‌బీఐ బ్యాంకు ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో మాట్లాడారు. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా దేశంలోని అన్ని పార్టీలకు 12 వేల కోట్ల నిధులు అందితే అందులో బీజేపీకే 6,566 కోట్లు విరాళాలుగా కార్పొరేట్ సంస్థల నుంచి అందాయన్నారు. సుప్రీంకోర్టు తీర్పుననుసరించి ఎలక్టోరల్ బాండ్ల ద్వారా వివిధ పార్టీలకు వచ్చిన ఆదాయాన్ని ఎస్‌బీఐ బ్యాంకు ప్రజలకు వెల్లడించాల్సి ఉన్నా బీజేపీ ఒత్తిడికి తలొగ్గి సమాచారాన్ని ఇవ్వడం లేదన్నారు. వెంటనే బాండ్ల ద్వారా వచ్చిన ఆదాయాన్ని బహిర్గతం చేయాలన్నారు. పట్టణాధ్యక్షుడు తూముల నరేష్, బ్లాక్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, చిట్ల సత్యనారాయణ, పెంట రజిత, సంజీవ్, కౌన్సిలర్లు,నాయకులు పాల్గొన్నారు.

మంచిర్యాల జిల్లా ప్రజలకు మహాశివరాత్రి & మహిళాదినోత్సవ శుభాకాంక్షలు

ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచాలి


మందమర్రిరూరల్, మార్చి 7: రాబోయే ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేయాలని డీఆర్‌డీవో కిషన్ పేర్కొన్నారు. గురువారం ఐకేపీ కార్యాలయంలో స్వీప్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతీ ఒక్కరు ఓటు వేసే విధంగా అవగాహన కల్పించాలన్నారు. మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళలను సన్మానించారు. ఐకేపీ ఏపీఎం లలిత కుమారి, చారి, సునీత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

















మహాశివరాత్రి శుభాకాంక్షలతో
నేడే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.45,6.25,9.30 | ASIAN తారకరామ - కాచిగూడ 11.15,2.15

అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
అలంకార్(ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ ఎ/సి - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
ASIAN ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00
SV సినీస్క్వేర్ ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.35,1.00,1.30,4.20,7.15,10.20
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.20,1.25,4.40,7.40,7.25,10.25
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.15,12.00,2.45,8.15,11.00
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.30,1.30,4.30,7.40,10.40
ఎం.పి మాల్ - కాచిగూడ 10.15,1.40,7.40,10.40
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.30,1.25,4.30,7.40,10.40
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.30,1.40,4.40,7.40,10.50
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.30,1.40,4.40,7.40,10.50
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.30,1.30,4.40,7.45,10.50
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.10,1.15,1.45,4.20,7.25,10.30,11.00
ఆర్.కె. - బంజారాహిల్స్ 11.00,2.00,8.05,11.00
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,1.25,4.30,7.35,10.40
గలేరియా - పంజాగుట్ట 10.15,1.05,4.10,7.15,10.20
బికాన్ - హైటెక్‌సిటీ 10.30,1.35,4.40,7.45,10.50
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.30,1.25,4.30,7.35,10.40
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.30,1.25,4.30,7.35,10.40
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 10.30,1.35,4.40,7.45,10.50
అట్రియమ్ - గచ్చిబౌలి 10.30,1.35,4.40,7.45,10.50
ఎస్2 సోమ - మల్లాపూర్ 10.30,1.35,4.40,7.45,10.50
మూవీటైమ్ - అమీర్‌పేట 11.00,4.30,7.00,10.00
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 9.30,12.00,5.30,8.00,10.55
స్కైమాల్ - సనత్‌నగర్ 10.15,1.00,7.00
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.30,1.40,4.50,8.00,11.10
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,1.40,4.50,8.00,11.10
మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,1.40,4.50,8.00,11.10
సుధా - శాలిబండ 10.30,1.40,4.50,8.00,11.10
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.30,1.40,4.50,8.00,11.10
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,1.40,4.30,7.40,10.30
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.45,4.45,7.40,10.30
ఏషియన్ రాధిక - కాప్రా 10.40,1.30,4.30,7.40,10.30
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.40,1.40,4.45,7.30,10.30
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50,1.45,4.45,7.40,10.30
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15,9.15
షా షహెన్‌షా - చింతల్ 11.15,6.15,9.15
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.50,1.45,4.45,7.40,10.30
ఏషియన్ సినిమార్ట్ - ఆర్.సి.పురం 10.50,1.45,4.45,7.40,10.30
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.15,1.20,4.30,7.40,10.50
మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 10.15,1.20,4.30,7.40,10.50
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 10.15,1.20,4.30,7.40,10.50
లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.40,1.50,8.00,11.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.40,1.50,8.00,11.00
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.20,1.15,4.40,7.45,10.45
టివోలి - సికింద్రాబాద్ 11.00,4.40,10.40
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.40,7.30
మూవీమ్యాక్స్ - మౌలాలి 9.30,12.30,3.30,6.30,9.30

ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 6.30,9.30
రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
లక్ష్మీ-కృష్ణఘాట్ 6.15,9.30
శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
సప్తగిరి 70ఎంఎం - కాటేదాన్ 11.15,6.15,9.00
శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70ఎంఎం - అలియాబాద్

వరంగల్ | కరీంనగర్ | ఆదిలాబాద్ | మెదక్ | నల్లగొండ | రంగారెడ్డి | నిజామాబాద్ | ఖమ్మం | రాయచూర్ | మహబూబ్‌నగర్

GLOBAL CINEMAS LLP

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	ASIAN ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	స్కైమాల్ - సనత్‌నగర్
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	PVR అట్రియమ్ - గచ్చిబౌలి	మంత్రామాల్ - అత్తాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	టివోలి - సికింద్రాబాద్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR ఎస్2 సోమ - మల్లాపూర్	సుధా - శాలిబండ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	మిరాజ్ సినిమాస్ - చందానగర్	షా షహెన్‌షా - చింతల్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	ఏషియన్ సినిమార్ట్ - ఆర్.సి.పురం	లక్ష్మీనరసింహ - మియాపూర్	లక్ష్మీకళ సినీప్లైడ్ - మూసాపేట్
PVR గలేరియా - పంజాగుట్ట	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
PVR బికాన్ - హైటెక్‌సిటీ	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా	మూవీటైమ్ - అమీర్‌పేట	మరియు
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్			ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి	మీ అభిమాన థియేటర్లలో

BHUVANESHWARI PICTURES

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00am
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.45am
ASIAN cine ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 11.00am
ASIAN ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00am
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45am
లక్ష్మీకళ సినీప్లైడ్ - మూసాపేట్ 11.30am

ఆరంజ్ 70 - కరీంనగర్ | శ్రీనివాస 70 - నర్సాపూర్ | భవాని 70 - కొత్తకోట | రంగ 70 - వనపర్తి | భువనేశ్వరి 70 - విజా

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
నేడే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

ఎ.ఎం.బి.సినిమాస్ - గచ్చిబౌలి 10.30am	మంజీరామాల్ - కూకట్‌పల్లి 12.00pm
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.15pm	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 1.50pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 4.45pm	మంత్రామాల్ - అత్తాపూర్ 1.45pm
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.25pm	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 2.50pm
గలేరియా - పంజాగుట్ట 4.35pm	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.15pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 7.50pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 1.15pm
పివిఆర్ - ముసారాంబాగ్ 7.50pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm
అట్రియమ్ - గచ్చిబౌలి 11.00am	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.15pm
ఎస్2 సోమ - మల్లాపూర్ 1.15pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.30pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 1.20pm	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.15pm
ఎం.పి మాల్ - కాచిగూడ 1.00pm	సినిమాస్ - బాలానగర్ 7.30pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 4.30pm	సినిమాస్ - చందానగర్ 1.15pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.00am	లక్ష్మీకళ సినీప్లైడ్ - మూసాపేట్ 2.30pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.45pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 4.45pm

ఎస్2 - వరంగల్ | శ్రీదేవి - హన్మకొండ | శ్రీనివాస - కరీంనగర్ | గీతా - నిజామాబాద్ | వేణుమాల్ - నిజామాబాద్ | సినిమాస్ - ఆర్మూర్ | తిరుమల - మహబూబ్‌నగర్ | తిరుమల 70 - సూర్యాపేట

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI PICTURES 9885291789

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00am
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 10.15am	cine ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.40am
PVR సినిమాస్ - ఎర్రమంజిల్ 10.35am	ASIAN ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30pm
INOX జిఎస్ఎమ్ - మదీనాగూడ 10.55am	లక్ష్మీకళ సినీప్లైడ్ - మూసాపేట్ 11.30am
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.25am	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.40pm

ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస టాకీస్ - నర్సాపూర్ 11.00,2.00,6.00,9.00
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ | మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
నేడే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00.2.15.6.00.9.15

మల్లిఖార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.15,6.00,9.15
వెంకటరమణపద్మావతి 70 ఎ/సి - కాచిగూడ 11.15,2.30
లక్ష్మీకళ సినీప్రైడ - మూసాపేట్ 11.15,2.15,6.15,9.00
టివోలి 70ఎంఎం - సికింద్రాబాద్ 10.50,1.45,7.45
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.15,4.30,10.40
సినిమాస్ - చందానగర్ 10.00,7.15,10.30
తాళ్లూరి 70 - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.45pm | ప్రశాంత్ ఎ/సి - కాటెదాన్ 2.15pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.45,2.30,8.20,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.05,1.15,4.05,7.15,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.15,4.55,7.55,11.00
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.15,4.30,7.45,11.00
ఆర్.కె. - బంజారాహిల్స్ 10.15,4.30,7.45
ఎం.పి మాల్ - కాచిగూడ 10.20,4.30,7.40,10.40
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,1.20,7.40,10.40
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.10,4.10,7.30,10.40
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.10,4.00,7.15,10.30
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.15,4.20,7.45,11.00
ఏషియన్ రాధిక - కాప్రా 1.30,7.30
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.45,4.30,7.35
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.30,1.30,4.15,7.30
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.00,4.15,10.30
సినిమాస్ - బాలానగర్ 10.00,4.15,10.30

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
నేడే బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.20am
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.30pm
PVR సినిమాస్ - ముసారాంబాగ్ 10.55am
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.45pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 5.00pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 2.10pm
ASIAN ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00am
జె.పి.సినిమాస్ - చందానగర్ 7.30pm

PVR ఎస్2 70 - వరంగల్	గీతా - నిజామాబాద్	భువనేశ్వరి 70 - విజా
శ్రీదేవి - హన్మకొండ	PVR వేణుమాల్ - నిజామాబాద్	శ్రీనివాస 70 - నర్సాపూర్
శ్రీనివాస - కరీంనగర్	PVR సినిమాస్ - ఆర్మూర్	నేషనల్ ఎ/సి - కల్వకుర్తి
తిరందాజ్ 70 - కరీంనగర్	తిరుమల - మహబూబ్‌నగర్ / శ్రీనివాస 70 - జగిత్యాల	అలంకార్ 70 - సూర్యాపేట

SUCHIN CINEMAS 9030161717

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
నేడే బ్రహ్మాండమైన విడుదల



PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 10.55am
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.45am
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.35am
PVR సినిమాస్ - మూసారాంబాగ్ 10.35am
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.00am
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.30am
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 5.00pm

లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ | మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట

PVR ఎస్2 - వరంగల్	శ్రీనివాస - కరీంనగర్	PVR వేణుమాల్ - నిజామాబాద్	తిరుమల 70ఎంఎం -
శ్రీదేవి - హన్మకొండ	గీతా - నిజామాబాద్	PVR సినిమాస్ - ఆర్మూర్	మహబూబ్‌నగర్

B M CREATIONS RELEASE

జాయింట్ లేబర్ కమిషనర్‌తో కార్మికుల చర్చలు

ఏసీసీ, మార్చి 7: శాలివాహన పవర్ ప్లాంటు కార్మికుల సమస్యల పరిష్కారానికి వరంగల్‌లోని జాయింట్ లేబర్ కమిషనర్ ఎదుట గురువారం ప్లాంటు యాజమాన్యం, కార్మికులతో సమావేశం నిర్వహించారు. కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ పవర్ ప్లాంటు మూసి వేసి 15 నెలలు గడుస్తున్నా కార్మిక చట్టం ప్రకారం కార్మికులకు రావాల్సిన బెనిఫిట్స్ చెల్లించకుండా యాజమాన్యం మొండి వైఖరి అవలంభిస్తుందన్నారు. కార్మికుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని వినతిపత్రం అందించారు. బీఎంఎస్ జిల్లా కార్యదర్శి రాజుయాదవ్, ప్లాంటు కార్మిక సంఘం అధ్యక్షుడు కుంటాల శంకర్, సత్యనారాయణ, ఆనంద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 10న కన్‌క్లేవ్ సదస్సు

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 7: జిల్లా కేంద్రంలోని కార్తికేయన్ ఆసుపత్రి కాన్ఫరెన్స్ హాలులో ఈ నెల 10న ఉదయం 10 గంటలకు అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ, కన్‌క్లేవ్ సదస్సు జరుగుతుందని జిల్లా అధ్యక్షుడు నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి సంపత్‌రావు, పీఆర్‌వో రాజేశంలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సులో అయ్యప్ప స్వామి భక్తులు, బ్రాంచీల సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రెడ్‌క్రాస్ సొసైటీకి ఫ్రీజర్ అందజేత

కాసిపేట, మార్చి 7: మంచిర్యాల రెడ్‌క్రాస్ సొసైటీకి దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ అధికారులు రూ. 8 లక్షలతో ప్లాస్మా స్టోరేజీ డీప్ ఫ్రీజర్‌ను గురువారం దేవాపూర్‌లో అందజేశారు. కంపెనీ యూనిట్ హెడ్ మహేంద్ర ప్రతాప్ జోషి మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సొసైటీ విశిష్ట సేవలందిస్తుందని తెలి పారు. కంపెనీ అధ్యక్షుడు సత్యబ్రత్ శర్మ,హెచ్‌ఆర్ జీఎం ఆనంద్‌కులకర్ణి, అధికారులు బాల మురళీ, తిరుపతి, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ కంకణాల భాస్కర్‌రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

ముగ్గురు దొంగలు అరెస్ట్

శ్రీరాంపూర్, మార్చి 7: ఇటీవల వైన్‌షాపుల్లో దొంగతనాలు చేస్తున్న ముగ్గురు దొంగలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఏసీపీ వెంకటేశ్వర్లు, సీఐ బన్సీలాల్, ఎస్‌ఐ సంతోష్ ఆధ్వర్యంలో నిందితుల అరెస్ట్ చూపారు. కోటపల్లి మండలం అన్నారం గ్రామానికి చెందిన దుర్గం నందు చున్నంబట్టివాడలో ఉంటున్నాడు. మంచిర్యాల సూర్యనగర్‌కు చెందిన గుండేటి రాకేష్ అలియాస్ రాకీ, రాజీవ్‌నగర్‌కు చెందిన కోట సంజీవ్ బంధువులు. వీరికి సంజీవ్ మంచిర్యాలలో పరిచయమయ్యాడు. ముగ్గురు బ్రాందీషాపు ల్లో దొంగతనం చేసేందుకు నిర్ణయించుకొని గత నెల 28న జైపూర్‌లో, ఈ నెల 1న బెల్లంపల్లి, 3న శ్రీరాంపూర్, 4న రామకృష్ణాపూర్ వైన్‌షాపుల్లో నగదు, మద్యం సీసాలు దొంగిలించారు. పోలీసులు అప్రమత్తమై నిందితుల కోసం గాలింపు చేపట్టారు. చున్నంబట్టివాడలో ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వారి నుంచి రూ.71 వేల నగదు, మూడు సెల్‌ఫోన్లు, ఒక మొబైల్, బైక్, 10 బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు.

గోదావరిలో దూకిన మహిళను కాపాడిన జాలర్లు

ఫ్రెటింక్లయిన్‌కాలనీ, మార్చి 7: ఆత్మహత్య చేసుకునేందుకు గోదావరి నదిలో మహిళ దూకగా యువకుడి అప్రమతతో ప్రాణాలతో బయటపడింది. మంచిర్యాలకు చెందిన పుష్పలత అనే గృహిణి గురువారం బ్రిడ్జిపై నుంచి నదిలో దూకింది. అటుగా వెళ్తున్న సాగర్ అనే యువకుడు తాడును మహిళ దూకిన ప్రాంతానికి విసిరాడు. మహిళ తాడును పట్టుకోగా బోట్ల సాయంతో జాలర్లు ఆమెను సురక్షితంగా వెలికి తీసుకువచ్చారు.

పురుగుల మందు తాగి ఆత్మహత్య

లక్సెట్టిపేటరూరల్, మార్చి 7: దొడేపల్లి గ్రామానికి చెందిన సొప్పరి సత్తయ్య (61) గురువారం పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సత్తయ్య కడుపునొప్పితో బాధపడుతున్నాడు. గురువారం ఉదయం పంటకు మందు కొడుతానని చెప్పి పురుగుల మందు తీసుకుని పొలం సమీపంలోని చెరువు కట్టపై మద్యంలో పురుగుల మందు కలుపుకుని తాగి మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. భార్య గంగమణి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ చంద్రకుమార్ తెలిపారు.





మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజాభివృద్ధి

● జిల్లాలో ఘనంగా మహిళా దినోత్సవం



జైపూర్‌లో ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

జైపూర్, మార్చి 7: మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ బదావత్ సంతోష్ పేర్కొన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళలచే ఓటరు అవగాహన సదస్సు ర్యాలీని ప్రారంభించారు. మహిళలు ప్రభుత్వం అందించే రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు. మహిళలు ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ 18 సంవత్సరాలు నిండిన వారందరు ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు పిల్లలను చక్కగా చదివించాలని సూచించారు. అనంతరం ముగ్గుల పోటీలను ప్రారంభించి విజేతలకు బహుమతులు అందజేశారు. డీఆర్‌డీవో కిషన్, తహసీల్దార్ వనజారెడ్డి, ఏపీఎం రాజ్‌కుమార్, మండల సమాఖ్య మహిళలు పాల్గొన్నారు.

వేమనపల్లి: మండల పరిషత్ కార్యాలయంలో మహిళ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఎంపీపీ కోలి స్వర్ణలత, జెడ్పీటీసీ ఆర్.స్వర్ణలతలను అధికారులు సన్మానించారు. ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. తహసీల్దార్ రమేష్, ఎంపీటీసీ సంతోష్‌కుమార్, ఎంపీవో బాపురావు, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, కో ఆప్షన్ సభ్యుడు జాహెద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

నెన్నెల: మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. గొళ్లపల్లి, జంగాల్‌పేట ఎంపీటీసీలు బొమ్మెన హరీష్‌గౌడ్, గొలుసుల శిరీష, మాజీ ఎంపీపీ శ్రీమతి, మాజీ సర్పంచ్ తోట సుజాతశ్రీనివాస్, ఏపీఎం విజయలక్ష్మి, టీజీబీ ఫీల్డ్ ఆఫీసర్ సుధీర్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కోటపల్లి: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీడీవో ఆకుల భూమన్న అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మహిళ దినోత్సవాన్ని నిర్వహించారు. ఎంపీపీ మంత్రి సురేఖతో పాటు కార్యదర్శులు, మహిళ అధికారులు, సిబ్బందిని సన్మానించారు. సూపరింటెండెంట్ లక్ష్మయ్య, ఎంపీవో అక్తర్ మొహియొద్దీన్, ఆశ్రమ స్కూల్ హెచ్‌ఎం లావణ్య, కేజీబీవీ ఎస్‌వో హరిత, వైద్యఆరోగ్యశాఖ సూపర్‌వైజర్ జ్యోతి పాల్గొన్నారు.

మంచిర్యాల కలెక్టరేట్: మహిళలు సామాజిక, ఆర్థిక రంగాల్లో రాణించాలని అంజనీపుత్ర సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్, ఎండీ పిల్లి రవి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో వివిధ రంగాల్లో సేవలందించిన మహిళలను సన్మానించారు. వారు మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఇది ఎంతో గొప్ప విషయమన్నారు. లింగ సమానత్వం వైపు పురోగతి సాధించి అన్ని రంగాల్లో మహిళలు సమాన అవకాశాలు సాధించాలని కోరారు. డైరెక్టర్‌లు కిషన్, సంతోష్, తదితరులుపాల్గొన్నారు.

దండేపల్లి: మహిళలు అన్ని రంగాలలో రాణించి అభివృద్ధి చెందాలని ఎంపీపీ గడ్డంశ్రీనివాస్, ఎంపీడీవో జెఆర్ ప్రసాద్‌లు అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో మహిళ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. తహసీల్దార్ సంధ్యరాణి, డిప్యూటీ తహసీల్దార్ విజయ, సీనియర్ అసిస్టెంట్ లావణ్య, కార్యదర్శులు, ఈజీఎస్ మహిళ ఉద్యోగులను సన్మానించారు. పంచాయతీ కార్యాలయంలో ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యదర్శి శ్రీలతరెడ్డిని సన్మానించారు. ఎంపీవో శ్రీనివాస్, కార్యలయ సిబ్బంది ఆరుణ్‌కుమార్, నాగిరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

భీమారం: ఎంపీడీవో కార్యాలయంలో పలువురు మహిళలను ఘనంగా


కోటపల్లిలో మహిళా ఉద్యోగులను సన్మానిస్తున్న అధికారులు


అంజనీపుత్ర సంస్థ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలు

సన్మానించారు. జెడ్పీటీసీ భుక్య తిరుమల, ఎంపీటీసీ రూప, ఎంపీడీవో రాథోడ్ రాధా, ధర్మారాణి, మంచిర్యాల లయన్స్‌క్లబ్ సభ్యులు మల్లేష్, పున్నంచంద్, నాయకులు రవి, లక్ష్మణ్, సాంబశివ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తాండూర్: మహిళ దినోత్సవాన్ని మండలంలో నిర్వహించారు. పంచాయతీ ప్రత్యేకాధికారి ఎంపీడీవో శ్రీనివాస్ పారిశుధ్య కార్మికులను సన్మానించారు. వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో కిరణ్మయి, ఏఈవోలు పుష్పలత, ధనలక్ష్మీను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ ఈసా, ఎంపీటీసీ శంకర్‌లు సన్మానించారు. జెడ్పీటీసీ బానయ్య, కోఆప్షన్‌సభ్యుడు రహమత్‌ఖాన్, ఎంపీవో సత్యనారాయణ, కార్యదర్శులు పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: ఎంపీడీవో కార్యాలయంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఎంపీపీ గుర్రం మంగ శ్రీనివాస్‌గౌడ్, ఎంపీడీవో రాజేశ్వర్‌లు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ముగ్గుల పోటీలు నిర్వహించి మహిళలకు బహుమతులు అందించారు. జెడ్పీటీసీ వేల్పుల రవి, ఎంపీవో బీరయ్య,ఏపీవో రజియా సుల్తానా, నసీరోద్దీన్, ప్రభాకర్‌రావు, ఈసీ రఘు, రవీందర్ తదితరులుపాల్గొన్నారు.

ఏసీసీ: జిల్లా కోర్టు కాంప్లెక్స్ బార్ అసోసియేషన్ హాలులో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవంలో అదనపు సీనియర్ సివిల్ జడ్జి అర్పితరెడ్డి, జూనియర్ సివిల్ జడ్జి ఉపనిషద్వానిలను మహిళ న్యాయవాదులు సన్మానించారు. బార్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొత్త సత్తయ్య, రంగు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలోని సాయికుంటలో ఏర్పాటు చేసినకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అశోక్‌తేజ ఆధ్వర్యంలో మహిళ పారిశుధ్య కార్మికులు 20 మందిని సన్మానించారు. పెంట రజిత, హేమలత,పూదరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు పార్టీలు సహకరించాలి

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 7: రానున్న పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సహకరించాలని కలెక్టర్ బదావత్ సంతోష్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లో మంచిర్యాల,చెన్నూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఒక పోలింగ్ కేంద్రంలో 1500 మంది ఓటర్లకు ఉండే పరిమితి 1600 మందికి పెంచామని తెలిపారు. ఎన్నికల తహసీల్దార్ శ్రీనివాస్, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

వంద శాతం పని కల్పించేందుకు చర్యలు

ఉపాధిహామీ కూలీలకు వందశాతం పని కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బదావత్ సంతోష్ పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ రాహుల్, డీఆర్‌డీవో కిషన్, డీఈవో యాదయ్యతో కలిసి సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ కూలీల సంఖ్యను పెంచాలని,కూలీ ధరలు,పని దినాలు పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి


కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న హెల్త్ వర్కర్లు

నస్పూర్, మార్చి 7 : నేషనల్ హెల్త్ స్కీమ్‌లో పని చేస్తున్న ఎంఎల్‌హెచ్‌పీ, ఆర్‌బీఎస్‌కే, రెండో ఏఎన్‌ఎం తదితర కాంట్రాక్టు ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని కలెక్టరేట్ ఎదుట ఏఐటీయుసీ ఆధ్వర్యంలో గురువారం నిరసన చేపట్టారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను కార్యాలయ ఏవో రాజేశ్వర్, డీఎంహెచ్‌ఓ కార్యాలయ సూపరింటెండెంట్ విశ్వేశ్వర్ రెడ్డిలకు అందించారు. ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు మాట్లాడుతూ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరూ పేద, మధ్య తరగతికి చెందినవారన్నారు. ప్రతీ నెల వేతనాలు అందకపోతే కుటుంబ పోషణ భారంగా మారుతుందన్నారు. మూడు నెలల నుంచి నేషనల్ హెల్త్ స్కీంలో పని చేస్తున్న వారికి వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను చేపట్టాల్సి ఉంటుందన్నారు. బాపు, రాజు, అప్సర, హరీష్, ప్రతిజ్ఞ, మహేందర్, ప్రవళిక, సందీప్, నవ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం హామీలను నెరవేరుస్తుంది

ఏసీసీ, మార్చి 7: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేరస్తుందని డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అన్నారు. గురువారం చింతపండువాడలో గృహజ్యోతి పథకం ద్వారా వినియోగదారులకు జీరో బిల్లును అందించారు. ఆమె మాట్లాడుతూ ఆరు గ్యారంటీ పథకాల అమలు వల్ల ప్రజలకు ఆర్థిక వెసలుబాటు కలిగిందన్నారు. ఇందిరమ్మ పథకం ద్వారా అర్హులు లబ్ధి పొందాలన్నారు. గ్యారంటీ పథకాలు రాని వారు మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తులు అందించాలన్నారు. పట్టణాధ్యక్షుడు తూముల నరేష్,కౌన్సిలర్ బానేష్, విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

పాఠశాల భవన నిర్మాణ పనులకు భూమిపూజ

జైపూర్, మార్చి 7 : మండలంలోని గంగిపెల్లిలో ఎంపీయూపీఎస్ పాఠశాల భవన నిర్మాణానికి గురువారం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. నాయకులు లింగారెడ్డి,జక్కుల వెంకటేశం, ఫయాజ్, రిక్కుల లక్ష్మీనారయణ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో అభివృద్ధి పనులకు భూమి పూజ


రాంపూర్‌లో బీటీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

రెబ్బెన, మార్చి 7: మండలంలోని రాంపూర్, కొత్త పులికుంట, రోళ్లపాడు గ్రామాల్లో అభివృద్ధి పనులకు గురువారం ఎమ్మెల్యే కోవ లక్ష్మి జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఏడుగురికి కళ్యాణలక్ష్మిచెక్‌లను అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ సౌందర్య, జడ్పీటీసీ సంతోష్, పీఏసీఎస్ చైర్మన్ సంజీవ్ కుమార్, తహసిల్దార్ జ్యోత్స్న, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య వాగ్వాదం

కాగా అభివృద్ధి పనులను ప్రారంభించటానికి వచ్చిన ఎమ్మెల్యే, జడ్పీచైర్మన్‌ను కాంగ్రెస్ శ్రేణులు అడ్డుకునే ప్రయత్నం చేశాయి. జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్కకు సమాచారం లేకుండా ఐటీడీఏ అధికారులు ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్‌ను పిలిపించి పనులను చేపట్టడం ఏంటనీ అధికారులను కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు ఎల్ రమేష్, ప్రధాన కార్యదర్శి దుర్గం దేవాజీ తదితరులు నిలదీశారు. దీంతో ఆగ్రహానికి గురైన కోవ లక్ష్మి అభివృద్ధి పనులను అడ్డుకోవటానికి మీరెవరని, ప్రొటోకాల్‌తో మీకేం సంబంధం అని తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అక్కడే ఉన్న పోలీసులు కాంగ్రెస్ నాయకులకు నచ్చజెప్పి పక్కకు తీసుకెళ్లటంతో వివాదం సద్దుమణిగింది.

చార్జీలు లేకుండా ఎల్‌ఆర్‌ఎస్‌ను వర్తింపజేయాలి

ఆసిఫాబాద్: ప్రజల నుంచి ఎలాంటి చార్జీలు తీసుకోకుండా ఎల్‌ఆర్‌ఎస్ స్కీంను వర్తింపజేయాలని గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎమ్మెల్యే కోవ లక్ష్మి కలెక్టర్ వెంకటేష్ దోత్రేకు వినతిపత్రం అందజేవారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంటనే జీవోను రద్దు చేసి ఎలాంటి చార్జీలు తీసుకోకుండా ఎల్‌ఆర్‌ఎస్ ద్వారా ప్లాట్లను ఉచితంగా రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మల్లికార్జున్, సహకార చైర్మన్ అలీబీన్ అహ్మద్, నాయకులు పాల్గొన్నారు.

క్రీడలు స్నేహపూర్వకంగా ఆడాలి

వాంకిడి, మార్చి 7: క్రీడలు స్నేహపూర్వకంగా ఆడాలని జడ్పీటీసీ అజయ్‌కుమార్‌అన్నారు. గురువారం భగత్‌సింగ్ వర్థంతి సందర్భంగా డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు నారాయణ, కార్తీక్ పాల్గొన్నారు.

నాణ్యతగా రోడ్డు నిర్మించాలి

వాంకిడి, మార్చి 7: నాణ్యత లోపించకుండా రోడ్డు పనులు చేపట్టాలని ఎంపీటీసీ ప్రవీణ్ కాంట్రాక్టర్‌ను కోరారు. గురువారం వాంకిడి నుంచి ఖమాన వరకు రూ.1.5కోట్లతో చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు.

'పది' విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

కెరమెరి, మార్చి 7: పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేకశ్రద్ధ చూపాలని ఏసీఎంవో ఉద్దవ్ అన్నారు. గురువారం ఆయన అనార్‌పల్లి ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. పదవ తరగతిలో వందశాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పనిచేయాలన్నారు. అలాగే టీడబ్ల్యూపీఎస్ పాఠశాలలు, చింతపల్లి, కోలాంగూడ, జైరాంగూడ, అంద్‌గూడ పాఠశాలలను సందర్శించారు.

శ్రీసరస్వతీ శిశు మందిర్ వార్షికోత్సవం

ఆసిఫాబాద్ రూరల్, మార్చి 7: జిల్లాకేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో ప్రీప్రైమరీ తరగతుల వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

బ్రహ్మోత్సవాలకు ఆలయం ముస్తాబు

కెరమెరి, మార్చి 7: మండలకేంద్రంలోని వేంకటేశ్వర స్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబయింది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉత్సవాలు ప్రారంభం కానుండగా ఆలయకమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు.

విద్యార్థులకు అభినందనలు

ఆసిఫాబాద్ రూరల్, మార్చి 7: జిల్లాకేంద్రంలోని సేంట్ మేరీ పాఠశాలకు చెందిన విద్యార్థులు నవీన్, సాయివర్ధన్ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలుర హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక కావడంతో గురువారం వారిని ప్రిన్సిపాల్ సిస్టర్‌మేరీ, కరస్పాండెంట్‌రూసీ, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి:పీవో


ఆహారాన్ని పరిశీలిస్తున్న ఐటీడీఏ పీవో కుష్బు గుప్తా

కెరమెరి, మార్చి 7: ఆశ్రమపాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ఐటీడీఏ పీవో కుష్బు గుప్తా అన్నారు. గురువారం మండలంలోని జోడేఘాట్ గిరిజన బాలికల ఆశ్రమపాఠశాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెనూ పాటించకుంటే ఉపాధ్యా యులపై చర్యలు తీసుకుంటామన్నారు. అంతకుముందు ఆమె కుమరంభీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సమాధి వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే హాస్టల్‌లోని స్టోర్‌రూం, వంటగది, మరుగుదొడ్లను పరిశీలించి శుభ్రంగా ఉంచాలన్నారు. ఆమెవెంట డీటీడీవో రమాదేవి, అధికారులు ఉన్నారు.

కేజీబీవీ పాఠశాల ఎదుట విద్యార్థినుల ఆందోళన


పాఠశాల ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థులు

చింత లవనానే పల్లి, ఫిబ్రవరి 7: మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల ఎదుట ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ విద్యార్థులు గురువారం సాయంత్రం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాటాడుతూ.. ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్‌లో మొత్తం 14మంది విద్యార్థులు ఉన్నారని, మ్యాథ్స్‌కు సంబంధించి కొన్నిరోజులుగా టీచర్ లేకపోవడంతో పరీక్షలు సరిగారాయలేక పోతున్నామన్నారు. మ్యాథ్స్ టీచర్‌ను ఏర్పాటు చేయాలని కేజీబీవీ పాఠశాల ఇన్‌చార్జీ స్పెషల్ ఆఫీసర్‌ను అడగగా విద్యార్థులతో నిర్ల క్ష్యంగా మాట్లాడడంతోపాటు మీరు చాలా ఎక్కువగా చేస్తున్నారని, మీపై పోలీస్‌స్టేషన్‌లో కేసులు పెట్టిస్తానని బెదిరించినట్లు విద్యార్థులు వాపోయారు. భోజనవసతి సైతం తమకు కల్పించలేదని విద్యార్థులు తమ ఇళ్లకు వెళ్లేందుకు సిద్ధం అయ్యారు. కాగా విద్యార్థులను వేధించిన టీచర్‌పట్ల చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

పులుల సంరక్షణలో అధికారిణులు

● నేడు మహిళా దినోత్సవం


అడవిలో విధుల్లో ఉన్న మహిళా అధికారిణులు

కాగజ్‌నగర్, మార్చి 7: అడవికి రాజు పులి.. అలాంటి పులిని చూస్తే ప్రతిఒక్కరు ఆమడ దూరం పరుగెత్తుతారు.. అలాంటింది పులులు ఉండే కాగజ్‌నగర్ అటవీ డివిజన్‌లో పులుల సంరక్షణ కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి విధులను నిర్వహిస్తున్నారు మహిళా ఉద్యోగులైన ఎఫ్‌ఆర్‌వో, ఎఫ్‌బీవో, ఎఫ్ఎస్‌వోలు. నిత్యం అడవిలో సంచరించి, పులుల పగ్‌మార్క్స్ గుర్తించటం, పులుల కారిడార్ విషయంలో ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు సమాచారం ఇస్తుంటారు. ఒక వైపు కుటుంబ బాధ్యతలు, మరో వైపు కఠినతరమైన ఉద్యోగం చేస్తూ తోటి మహిళలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. అటవీ శాఖలో ఉద్యోగం దొరికిందంటే కష్టంగా ఉంటుంది. సిర్పూరు అటవీ ప్రాంతంలో పులుల సంచారం అధికంగా ఉంది. మహారాష్ట్ర నుంచి కాగజ్‌నగర్‌కు కారిడార్ ఉండటంతో నిత్యం పులులు వస్తూ వెళ్తుంటాయి. వీటి సంరక్షణకు మహిళా అధికారులను కేటాయించారు. పగలు, రాత్రి వేళల్లో ఈ మార్గం గుండా వాహనాలు వెళ్లకుండా ట్రాకర్స్ ఇచ్చే సూచనలు పాటిస్తూ పులుల సంరక్షణ చేస్తున్నారు.

రెండు బాధ్యతలు..
-రమాదేవి, ఫారెస్టు రేంజ్ అధికారిణి, కాగజ్‌నగర్



ఒకవైపు ఇంటి బాధ్యతలు, మరోవైపు ఉద్యోగం. పులుల సంరక్షణ విషయంలో నిక్కచ్చిగా విదులు నిర్వహిస్తున్నాం. ఏమరపాటు లేకుండా ప్రణాళికబద్ధంగా పగ్‌మార్క్ గుర్తించి, ట్రాకర్స్‌సూచించిన విధంగా పులుల కారిడార్‌ను అనుసరిస్తాం.

ధైర్యం చేయాల్సిందే...
-శిరిష, ఎఫ్‌బీవో, కోసిని



పులులసంరక్షణ విషయంలో ధైర్యంచేయాల్సిందే. ఉద్యోగంలో చేరిన తర్వాతకాస్త భయం ఉండేది. పులులుకూడా ఇప్పుడు కుటుంబంలో ఒక్కటిగా అయినట్టు ఉంది. నిత్యం అడవిలోనే ఉండటంతో వన్యప్రాణుల రక్షణపై మక్కువ పెరిగింది.

వన్యప్రాణుల రక్షణ ధ్యేయంతో..
-లావణ్య, ఎఫ్‌బీవో, మండువా



వన్యప్రాణులకు రక్షణకల్పించే బాధ్యతల్లో ఉండడం సంతోషంగా ఉంది. నిత్యం అటవీ ప్రాంతంలోనే ఉండటం, పులుల కదలికలపై ఎప్పటికప్పుడు తెలుసుకుని ఉన్నతాధి కారులకు తెలియజేస్తాం. చాలా సంతోషంగా ఉంది.

క్రీడాకారులు క్రీడల్లో రాణించాలి

కాగజ్‌నగర్, మార్చి 7: క్రీడాకారులు చక్కటి ప్రతిభకనబరిచి జిల్లాకు మంచి పేరు తేవాలని రెవెన్యూ డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి ప్రమోద్ అన్నారు. బుధవారం రాత్రి ఎస్పీఎం క్రీడామైదానంలో క్రికెట్‌పోటీల ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు.

ద్వాదశ జ్యోతిర్లింగ దర్శనం

కాగజ్‌నగర్, మార్చి 7: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కాగజ్‌నగర్‌లో బ్రహ్మకుమారీస్ ఆధ్వ ర్యంలో ఎస్పీఎం ఫంక్షన్ హాలులో ద్వాదశ జ్యోతిర్లింగ దివ్యదర్శనాన్ని భక్తులకు కల్పించారు. దేశంలో ఎక్కడెకక్కడ శివాలయాలున్నాయో వాటిని భారతదేశ చిత్ర పటంలో చూపించారు. వీటిని చూసేందుకు భక్తులు అధికసంఖ్యలో వస్తున్నారు.

ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
కుమరం భీం జిల్లా వార్తలు
శుక్రవారం 8 మార్చి 2024

మార్చిలోనే మండుతున్న ఎండలు



- జిల్లాలో రోజురోజుకు పెరుగుతున్న భానుడి ప్రతాపం
- పగటి ఉష్ణోగ్రతలు 40డిగ్రీలకు చేరువలో
- జాగ్రతలు పాటిస్తే మేలు

జిల్లాలో నాలుగు రోజులుగా నమోదైన పగటి ఉష్ణోగ్రతలు..

తేదీ	ఉష్ణోగ్రతలు (డిగ్రీల్లో)
4	38.0
5	38.3
6	38.2
7	38.2

చింతలమానేపల్లి, మార్చి 7: మార్చి నెల ప్రారంభంలోనే ఎండలు దంచి కొడతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. దీంతో ప్రధాన కూడళ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల చేరువలో నమోద వుతున్నాయి. జిల్లాలో చలి, వేసవికాలాలు ఉష్ణోగ్రతల విషయంలో భిన్నపరిస్థితులు ఎదురవుతున్నాయి. చలి కాలంలో ఉష్ణోగ్రతలు సిర్పూర్(యు), లింగాపూర్, తిర్యాణి వంటి మండలాల్లో పది డిగ్రీలు నమోదవుతుండగా, ఎండాకాలంలో దీనికి వ్యతిరేకంగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతుంటాయి. ప్రస్తుతం ఎండలు 32-38.5 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి. దీంతో జనం బయటకు వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి. అత్యవసర పరిస్థితులు ఉంటే తప్ప అనవసరంగా బయటకు వెళ్లడానికి జనం జంకుతున్నారు. జిల్లాలోని అడవుల్లో సైతం చెట్ల ఆకులు పూర్తిగా రాలిపోయి పచ్చదనం కన్పించకుండా పోయింది. ఫలితంగా ఎండ వేడిమి అధికంగా ఉంటోంది. వచ్చేమూడు నెలలతో పాటు ఎండ తీవ్రత కన్పించనుంది.

నిర్మానుష్యంగా ప్రధాన చౌరస్తాలు..

జిల్లాలో 35డిగ్రీలపైనే పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతుండంతో రద్దీగా ఉండే చౌరస్తాలు నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఎండవేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు జనం జ్యూస్ సెంటర్లు, కొబ్బరి బొండాలు, ఐస్‌క్రీంలను ఆశ్రయిస్తున్నారు. ఉపాధికి పనికి వెళ్లే కూలీలు సైతం ఎండ తీవ్రత పెరుగక ముందే పనులను ముగించుకొని ఇంటి బాట పడుతున్నారు. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు పెరగడం తోపాటు వడగాలులు ఉండే అవకాశం ఉంటుందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే భూగర్భజలాలు పడి పోతున్నాయి. చెరువులు, కుంటల్లో నీరు ఎండిపోతున్నందున మూగ జీవాలకు సైతం తాగునీటికి తండ్లాట తప్పడం లేదు.

జాగ్రత్తలు పాటిస్తే మేలు..

ఎండాకాలంలో చాలా మందికి శరీరం డీహైడ్రేట్ అవుతుంది. డీహైడ్రేట్ కాకుండా తరచూ నీళ్లు, పండ్ల రసం తాగుతూ ఉండాలి. ద్విచక్ర వాహనాలపై ప్రయాణాలు చేయాల్సి వస్తే వేడిగాలి తగులకుండా తలకు కాటన్ టవల్, కర్చీఫ్ కట్టుకోవాలి. కళ్లకు అద్దాలు పెట్టుకోవాలి. త్వరగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవడంతోపాటు ఆహారంలో పండ్లు, కూరగాయలు ఉండేలా చూసుకోవాలి. శరీరాన్ని వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలి. దీంతో ఉక్కపోత నుంచి ఉపశమనం పొందడానికి వీలుంటుంది. సూర్యకిరణాలతో చర్మం పాలిపోయే ప్రమాదం ఉన్నందున సన్‌స్క్రీన్ లోషన్‌లు వాడితే ఉత్తమం.

ఎన్నికలకు సిబ్బంది సిద్ధంగా ఉండాలి: ఎస్పీ



మాట్లాడుతున్న ఎస్పీ సురేష్‌కుమార్

ఆసిఫాబాద్, మార్చి 7: రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు పోలీసు అధికారులు సిద్ధంగా ఉండాలని ఎస్పీ సురేష్‌కుమార్ అన్నారు. గురువారం ముందస్తుగా అందుకోసం తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా పోలీసు అధికారులకు జిల్లాపోలీసు కార్యా లయంలో ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోలీసులు అందరూ ఎన్నికల సంఘం నియంత్రణ, పర్యవేక్షణ, క్రమశిక్షణకు లోబడి పనిచేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై అవగాహనకలిగి ఉండాలన్నారు. సంబంధిత పోలీసు స్టేషన్ పరిధిలోని పోలింగ్‌కేంద్రాలపై పూర్తి అవగాహన కలిగిఉండి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలన్నారు. గత ఎన్నికల సమయంలో సమస్యలు సృష్టించే వారిపై పూర్తినిఘా ఏర్పాటు చేయాలన్నారు. వారికి కౌన్సెలింగ్ నిర్వహించాలన్నారు. అల్లర్లు, సమస్యలు సృష్టించే వారిపై చట్ట ప్రకారం కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామాల్లో సమస్యలు సృష్టించేవారిని బైండోవర్ చేయాలన్నారు.సమస్యాత్మక గ్రామాలను పర్యటిస్తూ గ్రామాలపై దృష్టిసారించాలని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ సదయ్య, కరుణాకర్, సీఐ రాణాప్రతాప్, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ రమేష్, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

రెండు బైక్‌లు ఢీ: ఇద్దరికి గాయాలు

లింగాపూర్, మార్చి 7: రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ఇద్దరికి గాయాలయిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. లింగాపూర్ ఎస్సై ప్రవీణ్ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం మండలంలోని గోపాల్‌పూర్ గ్రామ సమీపంలో ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కోవ ప్రభాకర్ తీవ్రంగా గాయపడగా ఆయనను హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. మరొకరు ఆకాశ్ స్థానికంగా చికిత్స పొందుతున్నాడన్నారు. కోవ ప్రభాకర్ తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



మాట్లాడుతున్న నాబార్డు డీడీఎం వీరభద్రుడు

ఆసిఫాబాద్‌రూరల్, మార్చి 7: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని నాబార్డు డీడీఎం వీరభద్రుడు అన్నారు. గురువారం మండలంలోని కౌటగూడలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు అన్నిరంగాల్లో సమాన హక్కులు వచ్చినప్పుడే దేశం ముందుకు వెళుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ యశోద, డీసీపీయూ జమున, వాసన్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

కెరమెరి: మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని ఎంపీడీవో కృష్ణమూర్తి అన్నారు. గురువారం కెరమెరి గ్రామ పంచాయతీలో మహిళలను సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగ, రాజకీయరంగాల్లో పురుషులతో సమానంగా పోటీపడాలన్నారు.

కాగజ్‌నగర్: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ షాహిన్ సుల్తానా అన్నారు. గురువారం పీఆర్టీయూటీఎస్‌శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోటీరంగంలో మహిళలు రాణించాలన్నారు. అనంతరం ఆమెను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పీఆర్టీయూటీఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు శ్రీనివాస్, ఆడె ప్రకాష్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాఖండ్ పాఠశాల సందర్శన

ఆసిఫాబాద్ రూరల్, మార్చి 7: ఉత్తరాఖండ్‌లో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం అమలుతీరు, విద్యార్థుల అభ్యసన ఫలితాలు, ఉపాధ్యాయులు అవలంభిస్తున్న వినూత్న పద్ధతులను జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ పరిశీలించారు. ఆయనవెంట ప్రధానోపాధ్యాయులు హనుమంతు, జిల్లా రూమ్‌టూరీడ్ ప్రతినిధి జెన్నీఫర్‌రాణి, ప్రవీణ్,నితీన్ తదితరులున్నారు.

టీయూటీఎఫ్ మండల కార్యవర్గం

ఆసిఫాబాద్‌రూరల్, మార్చి 7: ఆసిఫాబాద్ మండల టీయూటీఎఫ్ కార్యవర్గంను ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లాప్రధానకార్యదర్శి సదాశివ్ తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగాధన్‌రాజ్, అధ్యక్షుడిగామధుకర్, సహాధ్యక్షులుగా మహేష్, విద్యాసాగర్, ప్రధానకార్యదర్శిగా ప్రకాష్, సంయుక్తకార్యదర్శిగా తిరుపతి, వకీల్, కార్యదర్శిగా కృష్ణమూర్తి, కార్యదరుశలుగా గణేష్, కేశవ్, విశ్వనాథ్ తదితరులను ఎన్నుకున్నారు.

పీఎం విశ్వకర్మ పథకంతో చేతి వృత్తులకు చేయూత

- కలెక్టర్ వెంకటేష్ దోత్రే



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, మార్చి 7: ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంద్వారా అర్హులైన చేతివృత్తుల వారిని గుర్తించి చేయూత అందిస్తామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లాపంచాయతీ అధికారి భిక్షపతి, లీడ్‌డిస్ట్రిక్ట్ మేనేజర్ హనుమంతరావు, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ రఘులతో కలిసి ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకంలో లబ్ధిదారులను గుర్తించడంపై జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు, మండల పంచాయతీ అధికారులకు నిర్వహించిన శిక్షణ, అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి విశ్వకర్మర పథకం జిల్లాలోని 334పంచాయతీలు, రెండు పురపాలక సంఘాల పరిధిలో 18రకాల చేతివృత్తుల వారి నుంచి కామన్‌సర్వీస్ సెంటర్ ద్వారా దరఖాస్తులు స్వీకరించాలన్నారు. అందులో అర్హులైన వారిని గుర్తించి వివరాలను జిల్లాస్థాయి అమలు కమిటీకి సమర్పించాలని తెలిపారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి 18సంవత్సరాలు నిండిన వారు కుటుంబంలో ఒకరికిపథకం వర్తింపజేస్తామన్నారు. దరఖాస్తుదారులు ఆధార్‌కార్డు, మొబైల్ నెంబరు, బ్యాంకు అకౌంట్, రేషన్‌కార్డు వివరాలతో దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. సమావేశంలో షెడ్యూల్డ్‌కులాల అభివృద్ధి శాఖాధికారి సజీవన్, ప్రధానమంత్రి విశ్వకర్మపథకం శిక్షకులు రాజేష్‌యాదవ్, డీపీవో ఉమర్‌హుస్సేన్, సురేందర్ పాల్గొన్నారు.

అర్హులకు గృహజ్యోతి పథకం అమలు

ఆసిఫాబాద్ రూరల్: జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు గృహజ్యోతి పథకం అమలు చేస్తామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని దస్నాపూర్ కాలనీలో అదనపు కలెక్టర్ దీపక్‌తివారితో కలిసి ఇంటింటికి తిరుగుతూ లబ్ధిదారులకు జీరో కరెంటు బిల్లులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన పథకాలఫలాలను ప్రజలకు అందజేస్తామన్నారు. ప్రజలు పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, అదనపు కలెక్టర్

వాంకిడి: మండలకేంద్రంలోని ప్రభుత్వజూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని గురువారం కలెక్టర్ దోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి తనిఖీచేశారు. ఈసందర్భంగా ఏర్పాట్లపై ప్రిన్సిపాల్ సంపత్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీచేసి రికార్డులను పరిశీలించి ధరణి స్పెషల్‌డ్రైవ్ నిర్వహణ దరఖాస్తులపై తహసీల్దార్‌ను అడిగి తెలుసుకు న్నారు. ఇంద్రనగర్‌వద్ద మురికి కాలువను పరిశీలించి నీరు నిలువ ఉండకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

కలెక్టరేట్ ఎదుట ఏఐటీయూసీ, సీఐటీయూ ధర్నా

- పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు, మధ్యాహ్న భోజన కార్మికులు

ఆసిఫాబాద్, మార్చి 7: నేషనల్ హెల్త్‌మిషన్ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ పెండింగ్‌లో ఉన్నమూడు నెలలవేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ, మధ్యాహ్న భోజనకార్మికుల సమస్యలు పరిష్కరించాలని గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు గురువారం కలెక్టరేట్ ఎదుటవేర్వేరుగా ధర్నాలుచేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లాప్రధానకార్యదర్శి ఉపేందర్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమానపనికి సమానవేతనం చెల్లించాలన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రభుత్వపాఠశాలల్లో పని చేస్తున్న మధ్యాహ్న భోజనకార్మికులకు పెండింగ్‌లో ఉన్న అయిదు నెలల వేతనాలు, అల్పాహారం బిల్లులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ వెంకటేష్ దోత్రేకు వినతిపత్రాలు అందజేశారు.

బీఆర్ఎస్‌కు పలువురి రాజీనామా

చింతలమానేపల్లి/దహెగాం, మార్చి7: చింతలమానేపల్లి మండలంలో బీఆర్ఎస్‌పార్టీకి చెందిన ఎంపీపీ నానయ్య, జడ్పీటీసీ శ్రీదేవితోపాటు మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, దహెగాం మండలానికి చెందిన ఎంపీపీ సులోచన, జడ్పీటీసీ శ్రీరామరావు, వైస్‌ఎంపీపీ సురేష్, కోఆప్షన్ సభ్యుడు షౌకత్, పార్టీమండలాధ్యక్షుడు ప్రసాద్‌రాజు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు మూకుమ్మడిగా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. రాష్ట్రంలో బీఎస్పీ, బీఆర్ఎస్ పొత్తు ఉటుందని మాజీసీఎం కేసీఆర్ ప్రకటించి మా మనోభా వాలు దెబ్బతీశారని, దీంతో తాము బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

సిర్పూర్(టి), మార్చి 7: టీఎస్ఆర్‌డబ్ల్యూఎస్, టీటీడబ్ల్యూఆర్ గురుకులాల్లో 6,7,8,9తరగతుల్లో అందుబాటులోగల బ్యాక్‌లాగ్ ఖాళీ (బీఎల్‌వీ)లను భర్తీ చేయడానికి అర్హులైన విద్యార్థులనుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు డీసీవో బాలరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల23లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఏప్రిల్ 21న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామన్నారు.



వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలి

మందమర్రిటౌన్, మార్చి 7: పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానంలో వాకింగ్‌ట్రాక్ ఏర్పాటుచేయాలని మందమర్రి జీఎం మనోహర్‌కు గురువారం మందమర్రి వాకర్ అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు ప్రతిరోజు 600మంది వరకు వాకింగ్ చేస్తారని, ట్రాక్ లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

రిటైర్డు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మందమర్రిటౌన్, మార్చి 7: సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం పనిచేసి ఉద్యోగవిరమణ పొందిన రిటైర్డు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గురువారం సీఐటీయూబ్రాంచ్ అధ్యక్షుడు వెంకటస్వామి, అల్లి రాజేందర్ పర్సనల్‌మేనేజర్ శ్యాంసుందర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11వ వేతనఒప్పందం జరిగి రెండు సంవత్సరాలు అయినా పింఛన్ పెంచడం లేదన్నారు.

కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు

బెల్లంపల్లి, మార్చి7: సింగరేణి ఏరియాఆసుపత్రిలో అధికారులు కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారు ఐఎన్‌టీయూసీ నాయకులు సిద్దంశెట్టి రాజమౌళి, పేరం‌శ్రీనివాస్, ప్రకాష్ గురువారం ఒకప్రకటనలో పేర్కొన్నారు. అధికారులకు నాణ్యతతో కూడిన మందులు అందజేస్తున్నారని, కార్మికులకు నాణ్యత లేని మందులను పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. సమస్యలపైప్రశ్నిస్తే కక్షసాధింపుచర్యలకుపాల్పడుతున్నారన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



మందమర్రిలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జీఎం మనోహర్

శ్రీరాంపూర్, మార్చి 7: మహిళలు పురుషులతో సమానంగా అన్నిరంగాల్లో రాణించాలని శ్రీరాంపూర్ ఏరియా సేవా అధ్యక్షురాలు రాధాకుమారి అన్నారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని శ్రీరాంపూర్‌లోని సీఈఆర్‌క్లబ్‌లో గురువారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా శ్రీరాంపూర్ జీఎం బి సంజీవరెడ్డి హాజరై జ్యోతిప్రజ్వళన చేశారు. అనంతరం రాధాకుమారి మాట్లాడుతూ.. 2024 నినాదం "పెట్టుబడి పెట్టండి... మహిళల పురోగతిని వేగవంతం చేయండి" అని ఆమె పేర్కొన్నారు. మహిళలు వివిధ సంస్థల అధి పతులుగా ఉండడం సంతోషదాయకమన్నారు.

మందమర్రిటౌన్: మహిళలు అన్నిరంగాల్లో పైచేయి సాధించాలని మందమర్రి జీఎం మనోహర్ తెలిపారు. పట్టణంలోని సీఈఆర్ క్లబ్‌లో గురువారం ముందస్తు మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జీఎం మనోహర్ సేవా సమితి అధ్యక్షురాలు సవితమనోహర్‌తో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన క్రీడా, ఉపన్యాసపోటీల్లో మహిళలు అద్భుతంగా రాణించారన్నారు. అనంతరం సాంస్కృతిక పోటీలు నిర్వహించగా యువతులు, మహిళలు నృత్యాలు చేసి అలరించారు. పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు అందించారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

శ్రీరాంపూర్, మార్చి 7: శ్రీరాంపూర్ ఓసీపీలో నెల కొన్న సమస్యలపై గురువారం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా ఆధ్వర్యంలో కార్మికులు మేనేజర్‌కు వినతిపత్రం అందించారు. కొన్నిరోజులుగా పెండింగ్‌లో ఉన్నవాటిని పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపప్రధానకార్యదర్శులు కె వీరభద్రయ్య, ముష్కె సమ్మయ్య, చంద్రమోహన్, బద్రి బుచ్చయ్య, సతీష్, సత్తయ్య, శంకర్ పాల్గొన్నారు.

మహాశివరాత్రికి ముస్తాబైన శివాలయాలు



విద్యుత్ దీప కాంతుల్లో వాంకిడి శివాలయం

ఆసిఫాబాద్‌రూరల్/కాగజ్‌నగర్/వాంకిడి, మార్చి 7: మహాశివరాత్రిని పురస్కరించుకొని శివాలయాలు ముస్తాబయ్యాయి. జిల్లాకేంద్రం సందీప్‌నగర్‌లోని శివాలయం, బూర్గుడ, చిర్రకుంట, గుండిగ్రామాల్లోని శివాలయం, కాగజ్‌నగర్ ఈసుగాం శివమల్లన్న ఆలయం, వాంకిడి మండల కేంద్రంలోని చికిలి నదితీరాన ఉన్న శివాలయాలను విద్యుత్‌దీపాలతో అలంకరించారు. మహాశివరాత్రిని పురస్కరించుకొని ఆలయాల్లో ప్రత్యేకపూజలు, శివపార్వతుల కల్యాణం, రథోత్సవం అన్నదానం కార్యక్రమాలను నిర్వహించనున్నారు.











